

# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com
ఫోన్ : 0891- 2844000

8-14 జనవరి, 2023

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 46 | పేజీలు : 10

## ఏయూలో విదేశీ వికాసం

- విదేశీ విద్యార్థుల రికార్డు స్థాయి ప్రవేశాలు
- ఏయూలో1000 మార్కు దాటిన విదేశీ విద్యార్థుల సంఖ్య



విదేశీ విద్యార్థులకు కేరాఫ్‌గా ఆంధ్రవిశ్వవిద్యాలయం నిలుస్తోంది. ఐఐటీలకు దీటైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ముందస్తు సాంకేతిక ఒరవడి, జాతీయ స్థాయి ర్యాంకింగ్, అనుభవాజ్ఞులైన ఆచార్యులు ఇలా విదేశీ విద్యార్థులను ఆంధ్రవిశ్వవిద్యాలయం వైపు నడిపిస్తున్న అంశాలు ఎన్నో. సాగరతీరం ఒడ్డున కొలువైన సువిశాల ప్రాంగణం, స్నేహపూర్వకమైన వాతావరణం, ఆచార్యుల సంపూర్ణ సంరక్షణ, సహచర విద్యార్థుల ఆప్యాయత, విభిన్న సాంప్రదాయాలు.. ఇలా విదేశీ విద్యార్థులను ముగ్ధులను చేస్తున్న వర్సిటీ విశేషాలు మరెన్నో. ప్రపంచం నలుమూలల నుంచి 50 పైగా దేశాల విద్యార్థులకు అతిథ్యమిస్తున్న ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇటీవల మరో సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఈ ఏడాది జరిగిన ప్రవేశాలతో విదేశీ విద్యార్థుల సంఖ్య 1000 మార్కు దాటి చరిత్ర సృష్టించింది. ఇలా దేశంలోని మారే రాష్ట్రస్థాయి విశ్వవిద్యాలయం సాధించని ఘనతను నెలకొల్పిన వేళ ఏయూలోని విదేశీ విద్యార్థుల మనోగతంతో పాటు, అనుభూతుల సమాహారం ఈ వారం ఏయూ లుక్స్ లో..

### పెర్‌ఫెక్ట్ టీమ్ వర్క్‌గా పనిచేస్తాం

దేశంలో ప్రాముఖ్యత విశ్వవిద్యాలయాల్లోని మల్టీ డిసిప్లినరీ సిస్టమ్ ఆరంభం నుంచి ఏయూలో ఉంది. విదేశీ విద్యార్థులకు ఇక్కడ అన్ని రకాల కోర్సులు, విభాగాలు అందుబాటులో ఉన్నాయి. దీంతో వారి ప్రవేశాలకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాం. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై వర్సిటీ ఖ్యాతిని వివరిస్తున్నాం. విదేశీ విద్యార్థుల అవసరాలు, స్నేహపూర్వక వాతావరణం, భద్రత, సౌకర్యాల కల్పనలో వర్సిటీ యంత్రాంగం టీమ్ వర్కుగా పనిచేస్తోంది. ఆయా దేశాల కల్చర్స్‌కు సంబంధించిన కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నాం. ఇన్నోవేషన్, స్టార్టప్ కల్చర్‌ను విస్తృతంగా క్రియేట్ చేస్తున్నాం. భద్రత విషయంలో రాజీలేని చర్యలు తీసుకుంటున్నాం. విదేశీ విద్యార్థుల కోసం దేశంలోనే పప్రథమంగా కోవిడ్ ఫ్రీ వ్యాక్సినేషన్ క్యాంపు నిర్వహించాం. ఇంటర్నేషనల్ విద్యార్థుల కోసం ప్రతి హాస్టల్‌కు ఒక వార్డెన్ నియామకం, రెండు రోజులకోసారి పర్యవేక్షణ అమలు చేస్తున్నాం. ప్రవేశాలను మరింతగా పెంచడం ద్వారా ఏయూ అభివృద్ధికి బాటలు వేయడంతో పాటు కాస్మోపాలిటన్ నగరంగా విశాఖకు అంతర్జాతీయ బ్రాండ్ వెల్యూ పెంచుతాం.

**– వైస్‌ఛాన్స్‌లర్, ఆచార్య ప్రసాదరెడ్డి**

వివరాలు 2, 3లో



వీసీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఏయూ పూర్వ విద్యార్థిని, ఇథియోపియన్ మినిస్టర్ డాక్టర్ ఇర్గోగి

## ప్రజల సంక్షేమం కోసమే జీఓ నెం. 1

- జీఓ నెంబర్ 1 ని రాజకీయ కోణంలో చూడొద్దు
- రౌండ్ టేబుల్ సమావేశంలో మేధావుల అభిప్రాయం
- జీఓతో ఎవరి స్వేచ్ఛకు భంగం లేదని వెల్లడి



ఏయూ న్యూస్, జనవరి : ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓ నెంబర్ 1 నిలుస్తుందని మేధావులు అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం ఏయూ టిఎల్ఎన్ సభామందిరం వేదికగా ఆంధ్రవిశ్వవిద్యాలయం, విశాఖ నగర మేధావుల వేదిక నిర్వహించిన 'ప్రజల ప్రాణాలకు రక్ష జి.ఓ నెంబర్ 1' రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజల ప్రాణాలను రక్షించాలనే ఏకైక లక్ష్యంతో తీసుకువచ్చిన జిఓ నెంబర్ 1ని తామంతా స్వాగతిస్తున్నామని స్పష్టం చేసారు. ఈ సందర్భంగా ఏయూ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ జిఓ నెంబర్ 1 ఎవరి స్వేచ్ఛను హరించలేదని, మన బాధ్యతను గుర్తుచేసిందన్నారు. ఈ జిఓను వ్యతిరేకించడం మన బాధ్యతను మనం విస్మరించడంతో సమానమన్నారు. ఇటీవల జరిగిన కందుకూరు, గుంటూరు సంఘటనల్లో ప్రాణాలో కోల్పోయిన వారిని

తరువాయి 6లో

## అంతర్జాతీయంగా ఏయూను ప్రమోట్ చేస్తాం

- ఏయూ సందర్శనలో జర్మనీ, అమెరికా, స్విట్జర్లాండ్ దేశీయులు
- వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఆతిథ్యం నచ్చింది
- ఏయూ సామర్థ్యాన్ని భవిష్యత్ విజన్‌ను చక్కగా వివరించారు



ఏయూన్యూస్, జనవరి : అంతర్జాతీయ విశ్వవిద్యాలయంగా ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దడం జరుగుతోందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి అన్నారు. గురువారం ఏయూ సెనేట్ మందిరంలో అమెరికా,

తరువాయి 4లో

## 50 దేశాలు, 1006 మంది విద్యార్థులు

ప్రస్తుతం ఆంధ్రవిశ్వవిద్యాలయంలో 50 దేశాలకు చెందిన 1006. మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది ఆసియా, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా దేశాలకు చెందిన విద్యార్థులు ఎక్కువగా ఉంటున్నారు. ఇందులో ప్రధానంగా ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, ఇథియోపియా, జాంబియా, టాంజానియా, సిరియా, సూడాన్, అంగోలా, సోమాలియా, బొత్సవానా, బంగ్లాదేశ్, నేపాల్, కెన్యా, సౌత్ ఆఫ్రికా, వియాత్నాం. జోర్డాన్, మారిషన్, మడగాస్కర్, ఈజిప్ట్, పాలస్తీన దేశాలకు చెందిన విద్యార్థులు ఎక్కువగా ఉంటున్నారు. ఎక్కువ మంది ఏయూ ఇంజినీరింగ్ విభాగాల్లో విద్యనభ్యసించేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో పాటు ఎంబీఏ, కామర్స్, లా, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఆంథ్రోపాలజీ, ఎకనామిక్స్ ఇలా పలు విభాగాల్లో వీరి ప్రవేశాలు అధికంగా ఉంటున్నాయి. వర్సిటీ యంత్రాంగం విదేశీ విద్యార్థుల భద్రత, సౌకర్యాలు విషయంలో ప్రత్యేక శ్రద్ద తీసుకుంటుంది. దీంతో పాటు భోధన, స్నేహపూర్వక వాతావరణం విషయంలో ఏయూ పూర్వవిద్యార్థులైన ఆయా దేశాల విద్యార్థుల ప్రోత్సాహం, సలహాలతో ఎక్కువ మంది ఉన్నత విద్యనభ్యసించేందుకు ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని కేరాఫ్‌గా మార్చుకుంటున్నారు

## ఏటా అడ్మిషన్లు పెరుగుతున్నాయ్



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో విదేశీ విద్యారులు ప్రవేశాలు ఏటా పెరుగుతూ వస్తున్నాయి. ఈ ఏడాది వర్సిటీ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఆదేశాల మేరకు ప్రవేశాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాం. దీంతో ఈ ఏడాది ప్రవేశాలతో వర్సిటీలో విదేశీ విద్యార్థుల సంఖ్య 1000 మార్కును దాటింది. ఈ సంఖ్యను మరింతగా పెంచేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తున్నాం. ఏయూలో భోదన, స్నేహపూర్వక వాతావరణం, సౌకర్యాలు ఇలా అనేక అంశాల్లో ఏయూకు ఉన్న గుర్తింపు కారణంగా విద్యార్థులు ఎక్కువగా ఇక్కడ ప్రవేశాలు పొందుతున్నారు. ఇక్కడ చదివిన ఆయా దేశాల విద్యార్థుల ప్రోత్సాహం, ఫీడ్‌బ్యాక్ కారణంగా కూడా ఏయూలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. ప్రవేశాలకు, వారి దేశాలతో సంప్రదింపులు, సౌకర్యాలు కల్పనకు ఏయూలోని అంతర్జాతీయ విద్యార్థుల వ్యవహారాల కార్యాలయ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

–ఆచార్య ధనుంజయ్‌రావు,
డీన్, ఏయూ అంతర్జాతీయ విద్యార్థుల వ్యవహారాలు

## నిత్యం అందుబాటులో ఉంటున్నాం.



విదేశీ విద్యార్థుల విషయంలో ఏయూ ఉన్నతాధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. వారి ఆదేశాలకు అనుగుణంగా విద్యార్థులకు నిత్యం అందుబాటులో ఉంటున్నాం. వారితో ఎక్కువగా ఇంట్రాక్ట్ అవుతున్నాం. వారి అవసరాలు, సంస్కృతులు, వర్సిటీలో వారికి అవసరైమన వాతావరణం ఉందా, సమస్యలు ఎమైనా ఉన్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకుంటున్నాం. అయితే విదేశీ విద్యార్థులంతా ఆంధ్రవిశ్వవిద్యాలయంపై ప్రత్యేకమైన అభిమానాన్ని చూపిస్తున్నారు. ఏయూ అతిథ్యంతో పాటు ఇక్కడ సంప్రదాయాలు, ఆప్యాయతలను అమితంగా ఇష్టపడుతున్నట్లు వెల్లడిస్తున్నారు. ఇదంతా వర్సిటీ యంత్రాంగం దశాబ్ధాల కృషికి నిదర్శనం. రానున్న రోజుల్లో వర్సిటీలో విదేశీ విద్యార్థుల ప్రవేశాలు మరింత పెరిగేలా, వర్సిటీ ఖ్యాతి మరింత విస్తరింపేజేసేలా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటాం.

–ఆచార్య శ్రీనివాసరావు,
అసోసియేట్ డీన్, ఏయూ అంతర్జాతీయ విద్యార్థుల వ్యవహారాలు


### ఆంధ్రా యూనివర్సిటీలో విదేశీ విద్యార్థుల ప్రవేశాల వివరాలు ఇలా

| విద్యాసంవత్సరం | - విద్యార్థుల సంఖ్య |
|---|---|
| 2018 - 19 | 238 |
| 2019 - 20 | 199 |
| 2020 - 21 | 265 |
| 2021 - 22 | 214 |
| 2022 - 23 | 325 |






## తెలుగు కూడా నేర్చుకుంటున్నాం



ఆంధ్రవిశ్వద్యాలయంతో మాకు విడదీయరాని అనుబంధం ఉంది. మాదేశానికి చెందిన చాలా మంది విద్యార్థులు ఇక్కడ ఉన్నత విద్యను అభ్యసించారు. విదేశీ విద్యార్థుల పట్ల చాలా గౌరవం ఇక్కడ కనిపిస్తుంది. విద్యాభోదన విషయంలో ఏయూ టాప్ పొజిషన్‌లో నిలుస్తుంది. సెమిస్టర్ టు సెమిస్టర్ సబ్జెక్ట్స్ అనుసంధానం ఇక్కడ బావుంటుంది. విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంచే విధంగా సిలబస్‌ను రూపొందిస్తారు. ప్రస్తుతం మేము ఏయూలో బీటెక్ పెట్రోకెమికల్ ఇంజినీరింగ్, ఈఈఈ, మెకానికల్ ఇంజినీరింగ్ అభ్యసిస్తున్నాం. స్నేహపూర్వక వాతావరణం, క్రమశిక్షణ భాగుంటాయి. ఇక్కడి స్థానిక విద్యార్థులతో మేము ఎక్కువగా ఇంట్రాక్ట్ అవుతున్నాం. అందుకోసమే తెలుగు కూడా నేర్చుకుంటున్నాం.

–ముబార్క్, హమెద్, ఇషాక్, సూడాన్


## ఎంతో మంది ఉన్నత స్థాయికి వెళ్లారు



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా ఎంతో మంది మా దేశంలో ఉన్నత స్థాయికి వెళ్లారు. ప్రభుత్వ ఉన్నత ఉద్యోగులు, రాజకీయ ప్రముఖులు ఇలా అన్ని రంగాల్లోను ఉన్నారు. వారి స్ఫూర్తితోనే నేనే ఏయూను ఉన్నత విద్యకు ఎంచుకున్నాను. ప్రస్తుతం ఏయూలో సీఎస్ఈ విభాగం ద్వారా విద్యనభ్యసిస్తున్నాను. లైబ్రరీ, స్పోర్ట్స్, పార్మశీ ల్యాబ్స్ ఇలా అన్ని పరిశీలిస్తాను. ఏయూలో ప్రపంచ స్థాయి బెస్ట్ ఇన్‌ఫ్రస్ట్రక్చర్ ఉందని భావిస్తున్నాను.

– అస్జా కోడ్జో, టోగో


## విదేశీ విద్యార్థులే ఏయూ బ్రాండ్ అంబాసిడర్స్



ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉంది. ఎంతో అనుభవాజ్ఞులైన ఆచార్యులు ఇక్కడ ఉన్నారు. అయినప్పటికీ వారు చాలా సాధారణంగా ఉంటారు. వారి నుంచి చాలా నేర్చుకోవచ్చు. ఎడ్యుకేషన్ పరంగా ఆంధ్రవిశ్వవిద్యాలయానికి మంచి గుర్తింపు ఉంది. ఇక్కడ చదువుకున్న విదేశీ విద్యార్థులే ఏయూకు నిజమైన బ్రాండ్ అంబాసిడర్స్‌గా భావిస్తాను. ఎందుకంటే ఇక్కడ చదువుకున్న విద్యార్థులు కచ్చితంగా వారి కుటుంబ సభ్యులకు ఏయూలోనే ఉన్నత విద్యాను చదవాలని సూచిస్తారు.

–అబ్దులయే టూరే, మాలీ

## ర్యాంకింగ్‌లో మంచి పొజిషన్



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో మాకు ఇంటి వాతావరణమే కనిపిస్తుంది. స్వేచ్ఛగా ఇక్కడ తిరగొచ్చు. సంస్కృతి కూడా మాకు చాలా సిమిలర్‌గా ఉంటుంది. ర్యాంకింగ్‌లో ఏయూ మంచి పోజిషన్‌లో ఉంది. అందుకే ఇండియాలో చాలా యూనివర్సిటీలు ఉన్నప్పటికీ ఏయూను ఎంపిక చేసుకున్నాం. మాదేశం మాదిరిగానే ఏయూ సముద్రతీరాన్ని ఆనుకొని ఉండటం కూడా ఇక్కడ చదవడానికి ఒక కారణం. ప్రస్తుతం మేము ఈఈఈ, సీఎస్ఈ విభాగాల్లో విద్యనభ్యసిస్తున్నాం. షార్ట్ ఫిల్మ్స్ చేయాలని, డిజిటల్ ఫొరెన్సిక్‌లో కంపనీ పెట్టాలన్నది మా ఆకాంక్ష.

– సతీర పెరేరా, లితుసన్, శ్రీలంక


## భద్రతా పరంగా ఎలాంటి సమస్య రాలేదు



మేము ఆంధ్రాయూనివర్సిటీలో చేరి ఇప్పటికి కరెక్టగా 100 రోజులు అయ్యింది. అయితే ఈ వందరోజుల్లో ఒక్కసారి కూడా మాకు ఎలాంటి భద్రతా సమస్య తలెత్తలేదు. నిజంగా ఇది సాధారణ విషయం కాదు. ఏయూలోని క్రమశిక్షణకు, ఇక్కడి ప్రజల ఆప్యాయతకు ఇది నిదర్శనం. ప్రస్తుతం మేము ఏయూలో బీటెక్ బయోటెక్నాలజీ, మెకానికల్ ఇంజినీరింగ్, సీఎస్ఈ కోర్సుల్లో విద్యనభ్యసిస్తున్నాం. ఇక్కడి టీచింగ్, ప్రయోగాత్మక విజ్ఞానం ఆసక్తికరణంగా ఉన్నాయి. విశాఖతో పాటు విశాఖ చుట్టుపక్కల ఏజన్సీ ప్రాంతాలు అత్యంత ఆకర్షణీయమైనవి.

–రాబిన్, అవిజిత్, నట్టో, బంగ్లాదేశ్

## సాంకేతికత అందిపుచ్చుకోవడంలో ఏయూ టాప్



కొత్త సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఏయూ అగ్రస్థానంలో ఉంది. ప్రస్తుతం ఇక్కడ మేము ఎంబీఏ, డీసీఎంస్ విభాగాల్లో విద్యనభ్యసిస్తున్నాం. ఈ విభాగాలు దేశంలోనే తొలిసారి అందుబాటులోకి తెచ్చిన వర్సిటీగా ఏయూ నిలిచింది. ప్రస్తుతం మా విభాగాల ద్వారా అందిస్తున్న సిలబస్ కూడా ఆకర్షణీయంగా ఉంటుంది. ఏయూలో విజ్ఞానం సంపాదించడం ద్వారా టీచింగ్‌లో స్థిరపడాలని, మా ప్రభుత్వానికి ఆర్థిక సలహాదారుగా నిలవాలని మేము ఆకాంక్షిస్తున్నాం.

– కొరీర్, ఆసిబ్, కెన్యా



## ఏయూ ప్రోత్సాహం మరువలేనిది



మా దేశానికి చెందిన ఎంతో మంది విద్యార్థుల ఉన్నత విద్యకు ఆంధ్రవిశ్వవిద్యాలయం బాటలు వేసింది. ఇక్కడి ఆచార్యులు చూపించే ఆత్మీయత, సంరక్షణ అద్భుతమైనవి. అన్ని అంశాల్లోను ఆంధ్రవిశ్వవిద్యాలయం మెరుగైన సౌకర్యాలు అందిస్తోంది. పూర్తి సామర్థంతో ఇంటర్నేట్ సౌకర్యం ఇక్కడ అన్ని విభాగాలకు అందుబాటులో ఉంది. గతంలో మా దేశం నుంచి అనేక మంది విద్యార్థులు ఏయూలో విద్యనభ్యసించారు. 2019లో మేమంతా ఏయూలో చేరడం జరిగింది. విద్యాభోదనతో పాటు స్థానిక విద్యార్థుల సహచర్యం మాకు భాగా నచ్చింది. ప్రస్తుతం మేము ఏయూలో మెకానికల్ ఇంజినీరింగ్, ఎంబీఏ, పార్మశీ కోర్సులను అభ్యసిస్తున్నాం. ఆంధ్రవిశ్వవిద్యాలయం అందిస్తున్న ఉన్నత విద్యా సహకారాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా ఉన్నతస్థాయి అవకాశాలను పొందాలన్నది మా ఆకాంక్ష.

– కెన్నేడి, నలేడి, లానే, బొత్సవానా

## ఐ లవ్ విశాఖపట్నం



నేను సిరియా నుంచి ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేయడానికి రావడం జరిగింది. ప్రస్తుతం ఏయూ ఎలాక్ట్రికల్ విభాగంలో పీహెచ్‌డీ విద్యార్థిగా ఉన్నాను. నేను ఇండియాలో ఉన్నత చదువులు చదవాలని నిర్ణయించుకున్నప్పుడు నా ముందు రెండు నగరాలు నిలిచాయి. అందులో ఒకటి ఢిల్లీ కాగా మరోకటి విశాఖపట్నం. అయితే నేను విశాఖనే ఎంపిక చేసుకున్నా. మా దేశం మాదిరిగానే ఈ ఆంధ్రపద్రేశ్ రాష్రం అంతా పూర్తిస్థాయిలో తీరప్రాంతం కలిగి ఉంటుంది. ఇక్కడి వాతావరణం మా సొంత ప్రాంత వాతావరణాన్ని తలపిస్తుంది. ఇక్కడి ప్రజలు చాలా ప్రేమ కలిగి ఉంటారు. ఇక్కడ ఆంధ్రవిశ్వవిద్యాలయం వాతావరణాన్ని నేను చాలా ఆశ్వాదిస్తున్నాను. అనుభవాజ్ఞులైన ఆచార్యుల పర్యవేక్షణలో పీహెచ్‌డీ పరిశోధనలు కొనసాగుతున్నాయి. మాస్కోలోని విద్యుత్ పరిశ్రమల్లో సేవలందించాలన్నది నా కాంక్ష. ప్రస్తుతం రెన్యుబుల్ ఎనర్జీ అంశంపై నా పరిశోధనలు సాగుతున్నాయి.

– అహ్మద్, అబీద్, సిరియా

## ఏయూతో 11 ఏళ్ల అనుబంధం



ఆంధ్రవిశ్వవిద్యాలయంతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. నా జీవితంలో విలువైన 11 సంవత్సరాలు ఇక్కడే గడిచింది. ఈ 11 ఏళ్లలో వర్సిటీ ద్వారా ఇక్కడి సహచర విద్యార్థుల ద్వారా ఎన్నో నేర్చుకున్నాను. 2016లో నేను ఏయూలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాలేజ్ ఆఫ్ లా ద్వారా ఎల్‌ఎల్‌బీ పూర్తిచేయడం జరిగింది. అనంతరం తిరిగి నా దేశానికి వెళ్లిన నేను 2019లో ఎల్‌ఎల్‌ఎమ్ చేయడం కోసం మరోసారి ఆంధ్రవిశ్వవిద్యాలయంలో అడుగు పెట్టాను. 2021 డిసెంబర్ నుంచి ఇక్కడే పీహెచ్‌డీ విద్యార్థిగా కొనసాగుతున్నాను. దీంతో 11 ఏళ్లుగా నాకు ఏయూతో మంచి అనుబంధం ఏర్పడింది. ఏయూలో చదువుతున్న క్రమంలోనే కొన్ని హిందీ సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు సైతం వేశాను. తెలుగులో శివం సినిమాలో కూడా నటించడం జరిగింది. ఏయూలో విద్యనభ్యసించడం ద్వారా ఉత్తమ అడ్వకేట్‌గా స్థిరపడాలన్నది నా ఆకాంక్ష.

– అభిదుల్లాహ్ అభిద్. అఫ్ఘనిస్థాన్

## న్యూక్లియర్ రేడియేష్‌పై పరిశోధనలు



నేను ఇప్పటికే ఈజిప్ట్‌లో లెక్చరర్‌గా ఉద్యోగం చేస్తున్నాను. అయితే ఏయూ జువాలజీ విభాగం ద్వారా మెరైన్ సైన్స్‌లో న్యూక్లియర్ రేడియేషన్ ప్రభావంపై పరిశోధనలు చేస్తున్నాను. ఇండియా చాలా గ్రేట్ కంటీగ్రా భావిస్తాను. ఈ విషయంలో ప్రపంచంలోని చాలా దేశాల ప్రజలకు తెలియదు. ఇక్కడి కల్చర్ విభిన్నంగా ఉంటుంది. వాతావరణము భిన్నమైనదే. ఇండియాలో 7 న్యూక్లియర్ పవర్‌ప్లాంట్స్ ఉన్నాయంటే అది చిన్నవిషయం కాదు. గతంలో నేను కొచ్చిన్, పాండిచేరిల్లో విద్యనభ్యసించాను. ప్రస్తుతం ఏయూలో పీహెచ్‌డీ చేయడం ఆనందంగా ఉంది. ఇక్కడి వాతావరణం, ఆచార్యులు, సహచర విద్యార్థుల సహకారం చాలా బాగుంటాయి.

– షరీఫ్ అహ్మద్, ఈజిప్ట్


## జాతీయ స్థాయి ర్యాంకింగ్ ఆధారంగా..



మేము పీహెచ్‌డీ చేయ డానికి ఆంధ్రవిశ్వవిద్యా లయాన్ని ఎంచుకు న్నాం. జాతీయ స్థాయి లో ఆంధ్రవిశ్వవిద్యా లయానికి ఉన్న ర్యాంకింగ్ ఆధారంగా ఇక్కడ చదవాలని నిర్ణయించుకన్నాం. దీంతో పాటు మా దేశానికి అనుగుణంగా ఇక్కడి వాతావరణం ఉంటుంది. అనుభవాజ్ఞులైన ఫ్యాకల్టీ ఇక్కడ ఉన్నారు. వారి భోదనతో పాటు కేరింగ్ చాలా విశిష్టమైనది. ఇక్కడి డిఫరెంట్ కల్చర్స్‌ను కూడా మేము ఆశ్వాదిస్తాం. అన్ని రకాలుగా యూనివర్సిటీ అందిస్తున్న సౌకర్యాలు భాగున్నాయి. అయితే హాస్టల్స్‌లో టాయిలెట్స్ కొంత మెరుగు పరచాలని కోరుకుంటున్నాం.

–న్గుయెన్‌తుయ్‌చి, న్గుయెన్ థ్రీట్రాంగ్, ట్రాన్‌చిలాన్,
త్రవన్ థీ తు హెూల్, యోతిహెూల్,
మాంగ్‌వాన్, తాన్‌లోన్ , వియాత్నం

## అదృష్టంగా భావిస్తున్నాను.



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించడం అదృష్టంగా భావిస్తున్నాను. ఇక్కడి వాతావరణం నాకు భాగానచ్చింది. మీడియా రంగంలో రాణించాలన్నది నా ఆకాంక్ష . అందుకు అనుగుణంగానే ఇక్కడ మాస్టర్ ఆఫ్ జర్నలిజం అండ్ మాస్ కమ్యునికేషన్ విభాగంలో చేరాను. అనుభవాజ్ఞులైన ఆచార్యుల సూచనలకు అనుగుణంగా విద్యసభ్యసిస్తున్నాను. వర్సిటీ కల్పిస్తున్న సౌకర్యాలు భాగున్నాయి.

– లిన్‌డాన్, వియాత్నం

## మా దేశ విద్యార్థులు ప్రోత్సాహంతో..



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో మా దేశానికి చెందిన చాలా మంది విద్యార్థులు విద్యనభ్యసించారు. వారి అనుభూతులు, ప్రోత్సాహం కారణంగానే పస్తుతం మేము ఏయూలో చేరడం జరిగింది. ప్రస్తుతం ఏయూలో హూమన్ జెనటిక్స్, కంప్యూటర్ సైన్స్ విభాగల్లో విద్యార్థులుగా ఉన్నాం. గతంలో మేము బ్యాచలర్ డిగ్రీ చదవడం జరిగింది. అయితే విశాఖ వాతావరణం మాకు బాగా నచ్చుతుంది. ఇక్కడి సహచర విద్యార్థులు ఆచార్యుల ఆప్యాయతలు మరువ లేనివి. ఇక్కడ విద్యాభ్యాసంతో ఫుడ్ టెక్నాలజీతో పాటు కంప్యూటర్ సైన్స్‌లో మా దేశంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షిస్తున్నాం.

– మైసారా, అస్నాయిని, కొమరోస్

## ఆచార్యుల ఇంట్రాక్షన్ బాగుంటుంది



వర్సిటీలో ఎంటెక్ సివిల్ ఇంజినీరింగ్ చేస్తున్న నేను ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి చాలా నేర్చుకున్నాను. హార్డ్ వర్క్ కు ఇక్కడి విద్యార్థులు, ఆచార్యులు మంచి ఉదాహరణ. సో నేను కూడా ఆదిశగానే కేవలం స్టడీనే కాకుండా సొంతంగా చాలా నేర్చుకోనేందుకు ప్రయత్నిస్తాను. ఈ కల్చర్‌ను ఏయూ నుంచే నేర్చుకోవడం జరిగింది. ఇక్కడి ఆచార్యులు విదేశీ విద్యార్థులతో చాలా బాగా ఇంట్రాక్ట్ అవుతారు. రూల్స్ అండ్ రెగ్యులేషన్ కూడా బాగున్నాయి. ఇక్కడి క్రమశిక్షణ జీవితంలో నాకు చాలా ఉపయోగపడు తుందని భావిస్తున్నాను. ఇంగ్లీష్ కూడా మంచిగా నేర్చుకుంటున్నాను.

– మహ్మద్ అమీన్, యమీన్

## ఇంటి వాతావరణం కనిపిస్తుంది.



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఉంటే మాకు ఇంట్లో ఉన్నట్లు అనిపిస్తుంది. ప్రస్తుతం మేము ఏయూలో స్కూల్ ఆఫ్ బిజినెస్, సోషల్‌వర్కు విభాగాల్లో విద్యనభ్యసిస్తున్నాం. ప్రపంచంలో ఎక్కడ స్థిరపడాలన్న ఏయూ మంచి బ్యాగ్‌గ్రౌండ్‌గా నిలుస్తుంది. ఏయూలో ఉన్న సౌకర్యాలు మరెక్కడ వుండవని భావిస్తున్నాం. విభాగ లైబ్రరీలతో పాటు సెంట్రల్ లైబ్రరీలో ఉన్న పుస్తక సంపద అబ్బురపరుస్తుంది. దీంతో పాటు వైఫై సౌకర్యం, ఇండస్ట్రీయల్ కనెక్టివిటీ భాగున్నాయి. ప్రపంచంలోని అందమైన కోస్టల్ సిటీల్లో విశాఖపట్నం ఒకటి. ఇంత అందమైన కోస్టల్ ప్రాంతాన్ని ఆనుకొని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉండటం నిజంగా అద్భుత పరిణామం.

–టోనీ కెషన్‌డ్రా, మడగాస్కర్


## సకల సౌకర్యాలకు నిలయం



ఉన్నత విద్యనభ్యసించడానికి ప్రపంచంలోనే కరెక్టర్ ప్లేస్‌గా ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని మేము భావిస్తున్నాం. ఇక్కడ అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయి. ఎలాంటి వాటికి కొదువలేదు. లైబ్రరీ, హైలీ ఇన్ఫ్రస్ట్రక్చర్, లాబ్స్, పూర్తి అనుభవాజ్ఞులైన ఆచార్యులు ఇలా అన్నింటా ఏయూ చాలా స్ట్రాంగ్‌గా ఉంది. అందుకే ఉన్నత విద్యనభ్యసించడానికి ఏయూ కరెక్ట్ ప్లేస్ అని మేము చెబుతున్నాం. ఇండస్ట్రీయల్ కనెక్టివిటి కారణంగా మంచి నైపుణ్యాన్ని మేము పొందగలుగుతున్నాం. ప్రస్తుతం మేము ఏయూలో సివిల్ ఇంజినీరింగ్, ఫుడ్ అండ్ న్యూట్రీషన్, ఎంబీఏ విభాగాల్లో విద్యార్థులుగా ఉన్నాం. ఏయూలో థియరీతో పాటు మంచి ప్రాక్టికల్ నాలెడ్జి మాకు లభిస్తోంది. అన్ని రకాల సౌకర్యాలను వినియోగించుకుంటున్నాం.

– పుష్కర్ ఝూ, రుభినా కర్కి, ప్రతిభా ఈమల్, నేపాల్

## ఏయూ మార్గదర్శకం..



ఎంతో మంది ఇథియోపియా విద్యార్థులను ఉన్నత విద్య దిశగా ఆంధ్రవిశ్వవద్యాలయం నడిపించింది. వందల మంది విద్యార్థులు మా దేశం నుంచి ఇక్కడకి వచ్చి ఉన్నత విద్యను పొందారు. వారి ప్రోత్సాహంతోనే మేము ఇక్కడికి రావడం జరిగింది. విభిన్న సంస-్కతులకు, స్నేహపూర్వక వాతావరణానికి, భద్రతకు ఏయూ చిరునామాగా భావిస్తున్నాం. ప్రస్తుతం మేము ఏయూలో బీ-పార్మశీ, ఎకనామిక్స్, కామర్స్, న్యూట్రిషన్ విభాగాల్లో విద్యనభ్యసిస్తున్నాం. వైద్యవిద్య, మెడికల్ టెక్నాలజీలో ఇండియా చాలా స్ట్రాంగ్‌గా ఉంది. ఈ నేపథ్యంలో ఈ దిశగా ఎక్కువ నేర్చుకోవాలని భావిస్తున్నాం.

– అస్లఫ్, వోషిహున్, మెహదీర్ అస్లఫ్, బిబిపోస్, ఇథియోపియా

## ఏయూ ఒక విజ్ఞాన గని



ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని నేను ఒక విజ్ఞాన గనిగా భావిస్తాను. ఇక్కడ ఆచార్యులు , పరిశోధకులు, విద్యార్థులు అందరూ మంచి నాలెడ్జి కలిగిన వారే. వర్సిటీలోనే కాదు విశాఖ నగరం అంతా ఇలాంటి పరిస్థితే కనిపిస్తుంది. ప్రస్తుతం నేను ఏయూలో సీఎస్‌సీ విద్యార్థిగా ఉన్నాను. ఇక్కడి టీచింగ్‌లో ఎప్పుడూ కొత్తదనం కనిపిస్తుంది. చుట్టు ఉన్న విద్యార్థులతో ఇంట్రాక్షన్ భాగుంటుంది. విద్యార్థులే కాదు విద్యార్థులకు బోధించడానికి ఆచార్యులు కూడా కష్టపడతారు. ఏయూలో విద్యాభ్యాసం ద్వారా ఫ్యూచర్‌లో మా దేశంలో ఒక కంపనీ పెట్టాలన్నది నా ఆకాంక్ష.

–ఓర్లాండో మాటుమోనా, మంగోళియా


# అంతర్జాతీయంగా ఏయూను ప్రమోట్ చేస్తాం



▸▸ మొదటి పేజీ తరువాయి

స్విర్జర్లాండ్, జర్మనీ దేశ ప్రతినిధులతో సమావేశం అనంతరం వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ స్టార్టప్ రంగంలో ఏయూతో కలసి పనిచేయాలని ఆహ్వానించారు. ఇటీవల కాలం లో ఏయూలో అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింద న్నారు. విభిన్న దేశాల కు చెందిన విద్యార్థులకు విద్యను అందించే కేంద్రంగా ఏయూ నిలుస్తోం దన్నారు. జ్ఞానానికి కేంద్రంగా, ఆవిష్కరణలకు నిలయంగా ఏయూ ను తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్న విధానాన్ని వివరించారు. ఏయూ లో జరుగుతున్న అబి వృద్దిని ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆహ్వానించారు. విశాఖ నగరం, ప్రజలు ప్రశాంతతను, ప్రేమను కాంక్షించే స్వభావం కలిగిన ఉంటార న్నారు. ఏయూ ఖ్యాతిని స్వయంగా వీక్షించి విదేశాలలో ప్రచారం చేయాలని వీసీ సూచిం చారు. అనంతరం వీరు ఏయూలోని అంతరా జతీయ విద్యార్థుల వసతిగృహాలను సందర్శించి విద్యార్థులతో ఆత్మీయంగా సమావేశమయ్యా రు. ఏయూ పాలక మండలి సభ్యులు పి.ఏసు పాదం మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాల యా న్ని అమెరికా, యూరప్ ఖండాలలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలతో అనుసంధానం చేసే దిశగా ప్రయత్నిస్తామన్నారు. కార్యక్రమం లో అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల అసోస యేట్ డీన్ ఆచార్య శ్రీనివాస్, చీఫ్ వార్డెన్ సి.హెచ్ ఆశా ఇమ్మానియల్‌రాజు, డాక్టర్ రాజ మాణిక్యం, డాక్టర్ కె.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విదేశీ ప్రతినిధు లు ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డిని సత్కరిం చారు. ఏయూ తరపున పాలక మండలి సభ్యులు యేసుపాదంను సత్కరించారు.


## కచ్చితంగా ఏయూలోనే చదివేవాన్ని



ఆంధ్రవిశ్వవిద్యాలయం స్వాగతించిన విధానం చాలా నచ్చింది. వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డితో పాటు పలువురు అధికారులు మాతో చాలాసేపు ఇంట్రాక్ట్ అయ్యారు. వారి బీజీ పనులు మానుకొని మాతో ఎక్కువసేపు గడపడం వారి నిబద్ధతకు నిదర్శనం. క్యాంపస్‌లో క్రమశిక్షణ, స్నేహపూర్వకవాతావరణం భాగా నచ్చాయి. నేను విద్యార్థి దశలో ఆంధ్రవిశ్వవిదాలయానికి వచ్చి ఉంటే కచ్చితంగా ఏయూలోనే ఉన్నత చదువులు చదివుండేవాన్ని.

– శామ్యూల్, స్విట్జర్లాండ్

## బెస్ట్ వీసీ ఇన్ మై లైఫ్



ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించిన క్రమంలో వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి స్వాగతించిన విధానం, యూనివర్సిటీ విజన్‌పైనా, అకడమిక్ ఎక్సలెన్స్ పైనా ఆయన మాట్లాడిన అంశాలు నన్ను ఎంతగానో ఆకర్షించాయి. ఆయని నిరాడంబర తనం, ఆయని మాటల్లో విద్యార్థుల భవిష్యత్ పట్ల నిబద్ధత ఆకట్టుకున్నాయి. నా జీవితంతో కలిసి వీసీలలో ఆచార్య ప్రసాదరెడ్డిని బెస్ట్ వీసీగా భావిస్తున్నాను.

– మైకేల్, జర్మనీ

## అమెరికాలో ఏయూను పమ్రోట్ చేస్తాను



ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఇక్కడి వాతావరణం చాలా ప్రశాంతంగా ఉంది. ఇక్కడి విద్యాభోదన, సౌకర్యాలను ఉన్నతాధికారులు చాలా స్పష్టంగా వివరించారు. విద్యార్థుల భవిష్యత్ కోసం చేస్తున్న కృషిని భవిష్యత్ విజన్ తెలియజేశారు. ఈ ప్రజంటేషన్ నాకు భాగా నచ్చింది. అమెరికాలో నేను ఒక వ్యాపారిని. అక్కడ అనేక కార్యక్రమాలకు నిత్యం హాజరవుతూ ఉంటాను. ఈ నేపధ్యంలో ఆయా కార్యక్రమాల ద్వారా ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని కచ్చితంగా ప్రమోట్ చేస్తాను.

– రొంబోలే, అమెరికా

## కొరియా విద్యార్థులను ఏయూ వైపు ప్రోత్సహిస్తాను



ఆంధ్రవిశ్వవిద్యాలయం సందర్శన మంచి అనుభూతినిచ్చింది. ఇక్కడి విదేశీ విద్యార్థుల కోసం చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఉన్నత విద్యాబోధన, స్టార్టప్ వంటి అంశాల్లో ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థులు మా ఇంటి పిల్లలుగా చూసుకుంటున్నామని వీసీ చెప్పడం ఆనందాన్ని కలిగించింది. కచ్చితంగా కొరియా విద్యార్థులను ఏయూలో విద్యనభ్యసిం చేందుకు ప్రోత్సహిస్తాను.

– జెస్సికా, కొరియా

# ఏయూ నాన్ టీచింగ్ ఫెన్సనర్స్ డే

## 75 ఏళ్లు వయస్సు పూర్తి అయిన పెన్సనర్స్‌ను సన్మానించిన రెక్టార్ ఆచార్య కె. సమత




**ఏయూ న్యూస్, జనవరి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్సనర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత ముఖ్యఅతిథిగా పాల్గోని 75 ఏళ్లు వయస్సు పూర్తి చేసుకున్న పెన్సనర్సును ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో ప్రతి పెన్సనర్లు ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నేపధ్యంలో పెన్సనర్స్ కు డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పెన్సనర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు పురస్కరించుకుని రక్తదాన శిభిరం నిర్వహించామని పెన్సనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు తాళ్ళూరి సైదయ్య తెలిపారు. పెన్సనర్స్‌కు పలు సంక్షేమకార్యక్రమాలు ప్రవేశ పెట్టినట్లు ఆంధ్రాయూనివర్శిటి నాన్ టీచింగ్ పెన్సనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి.అప్పారావు మాట్లాడుతూ డిసెంబర్ 2024 వరకు కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపికయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సి నాగశేఖరరెడ్డి, కోశాధికారి యస్.కె అహ్మద్, ఉపాధ్యక్షులు వానపల్లి భూలోకరావు, ఉపాధ్యక్షులు టు యస్.కె సుభాన్, కార్యనిర్వాహక కార్యదర్శి యస్. చిన్నారావు, సహాయ కార్యదర్శి యన్ ఎల్లాజి, కె. సన్యాసిరావు,తదితర మెంబర్లు, పాల్గోన్నారు.



# ఏయూలో శ్రీ జ్ఞాన సరస్వతి మహాయజ్ఞము

## పోస్టర్ ఆవిష్కరించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, జనవరి :** చదువులతల్లి శ్రీశ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి జన్మదినం వసంత పంచమి పురస్కరించుకుని ఆనంధాశ్రమ పీఠాధిపతులు ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 26న ఉదయం 7.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు ఆంధ్రవిశ్వవిద్యాలయం క్రీడా మైధానం పోలమాంబ గుడి ప్రక్కన 108 హెూమ గుండములతో అత్యంత వైభవంగా శ్రీ జ్ఞానసరస్వతి మహాయజ్ఞం నిర్వహించడం జరుగుతుంది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చాంబర్‌లో ఈ మహా యజ్ఞము సంబందించి పోస్టర్ ను ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్శిటిస్థలంలో పోలమాంబ గుడి సమీపంలో ఆక్రమణలు నిరోదించిన నేపధ్యంలో ఈ మహాయజ్ఞం ఇక్కడ నిర్వహించడం మంచి పరిణామంగా తెలిపారు. అట్లూరి నారాయణరావు చైర్మన్ చారిటబుల్ ట్రస్ట్ మాట్లాడుతూ శ్రీ జ్ఞానసరస్వతి మహాయజ్ఞనానికి ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు,అనుగ్రహభాషణముతోపాటు విరాట్ హిందూసంఘ్, వాసవిక్లబ్ గ్రేటర్ విశాఖ కపుల్స్, అట్లూరి నారాయణరావు చారిటబుల్ ట్రస్ట్, విశ్వభారతి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. చదువుల తల్లి ఆశఈస్సులు, బంగారు భవిష్యత్తుకు బాటలు అమ్మవారి ఆశీస్సులతో 108 హెూమగుండములుతో మహా యజ్ఞము జరుగుతుందని అందరూ ఆహ్వానితులేనని తెలిపారు.



## ఏయూను సందర్శించిన పూర్వ విద్యార్థులు




**ఏయూన్యూస్, జనవరి :** ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని పూర్వ విద్యార్థులు సందర్శించారు. ఈసందర్భంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఏయూ వీసీ పూర్వ విద్యార్థులు యు.ఎస్.ఎ,టెక్సాస్ ఎనర్జీ పి.ఆర్ తాళ్లూరి, డక్కన్ ఫైన్ కెమికల్స్ ఇండియా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డివిఎస్.నారాయణరాజులను ఘనంగా సత్కరించారు. అనంతరం వైస్ ఛాన్సలర్స్ ఆచార్య ప్రసాదరెడ్డి వర్సిటి ప్రగతి గురించి వివరించారు. వర్సిటిలో విద్యార్థులకు స్టార్టప్, ఇంకుబేషన్ సెంటర్ ఏర్పాటు, నాడు నేడులో హాస్టల్స్ రిన్నోవేషన్, పలు ప్రముఖ సంస్థలతో ఎంఓయూలు, దేశంలోనే ప్రధమంగా ఏయూలో 15 ఛైర్స్ ఏర్పాటు, వర్సిటి స్టార్ రేటింగ్, పర్యావరణ అవార్డులు, విదేశీ విద్యార్థులు ప్రగతి గురించి వివరించారు. మద్దిలపాలెం నుంచి ఏయూ మహిళా ఇంజనీరింగ్ వసతి గృహం వరకు లవ్‌కేర్ స్వచ్ఛంద సంస్థ 73 ఎకరాలు స్థలం అభివృద్ధి చేయడం జరిగిందని వీసీ తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ సంస్థ ఎటువంటి లాభాపేక్షలేకుండా వర్సిటికి స్థలం అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఇరువురూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సాదించిన ప్రగతిపై ప్రశంసించారు.




## ఏయూలో ఘనంగా వివేకానంద జయంతి

ఏయూ న్యూస్, జనవరి : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో స్వామి వికేకానంద జయంతిని నిర్వహించారు. గురువారం ఉదయం ఏయూ పరిపాలనా భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో వివేకానంద చిత్రపటానికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పూలమాల వేసి నమస్కరించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ మేధస్సు నిజమైన సంపదని, జ్ఞానం అనంతమైన గౌరవాన్ని, గుర్తింపును ఇస్తుందని వివేకానందుని జీవితం తెలియజేస్తుందన్నారు. ప్రపంచ దేశాలలో యువతకు స్వామి వివేకానంద జీవితం ఆదర్శంగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె. సమత, పాలక మండలి సభ్యులు పి.ఏసుపాదం, దూరవిద్య సంచాలకులు ఆచార్య కె.విశ్వేస్వర రావు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఎస్. హరనాథ్, డీన్‌లు ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, పూర్వ ఆచార్యులు డి.సూర్య ప్రకాశ రావు, ఆచార్య ఎన్.ఏ.డి పాల్, డాక్టర్ రాజమాణిక్యం, డాక్టర్ సి.హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజ్ విదేశీయులు తదితరులు పాల్గొన్నారు.





## ఈ వారం డాక్టరేట్లు

## ఫార్మాసూటికల్ సైన్స్‌లో రవీంద్రబాబుకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, జనవరి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫారాౖసూటికల్ విభాగంలో పరిశోధక విద్యార్థి కొండూరు రవీంద్ర బాబుకు డాక్టరేట్ లభించింది. డాక్టర్ కె. ఈశ్వర్ కుమార్, ప్రొఫెసర్ బి. రంగారావు పర్యవేక్షణలో రవీంద్రబాబు చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో రవీంద్ర బాబుకు పిహెచ్‌డి ప్రొసీడింగ్స్ ఇచ్చి అభినందించారు.

## కామర్స్ అండ్ మేనేజిమెంట్ విభాగంలో విజయ్‌కుమార్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, జనవరి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజిమెంట్ విభాగంలో పరిశోధక విద్యార్థి దాసరి విజయ్ కుమార్‌కు డాక్టరేట్ లభించింది. ఆచార్య శారదాదేవి, ఆచార్య కె.వి.రమణమూర్తి పర్యవేక్షణలో విజయ్‌కుమార్‌చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో రవీంద్ర బాబుకు పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందజేసి అభినందించారు.

## కామర్స్ మేనేజ్‌మెంట్ లో కాశీంకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, జనవరి :** ఆంధ్రా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ మేనేజ్‌మెంట్ లో పరిశోధన చేసిన విదేశీ విద్యార్థి ఎం.ఎస్.కాసిం కు పిహెచ్‌డి అవార్డు లభించింది. ఈ సందర్భం గా ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో పిహెచ్‌డి ప్రొసీడింగ్‌ను కాశీంకు అందజేసి అభినందించారు. ఈసందర్భంగా కామర్స్ మేనేజమెంట్ ఆచార్యులు, పరిశోధకులు, విదేశీ విద్యార్థులు కాశీంకు అభినందలు తెలియజేసారు.

## కెమిస్ట్రీ విభాగంలో రాజేశ్వరికి డాక్టరేట్




**ఏయూ న్యూస్, జనవరి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ విభాగంలో పరిశోధక విద్యార్థి లాలం రాజేశ్వరికి డాక్టరేట్ లభించింది. ఆచార్య వి. సిద్ధయ్య పర్యవేక్షణలో విజయవంతంగా చేసిన పరిశోధనకు చేసారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో లాలం రాజేశ్వరికి పిహెచ్‌డి ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందించారు. కెమిస్ట్రీ విభాగం ఆచార్యు లు, పరిశోధకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు

## ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ విభాగంలో మురళీధరరావుకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, జనవరి :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ విభాగంలో పరిశోధక విద్యార్థి మురళీధరరావుకు డాక్టరేట్ లభించింది. అసోసియేట్ ప్రొఫెసర్ ఎ.పల్లవి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను మురళీధరరావునకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి పిహెచ్‌డి ప్రొసీడింగ్స్ అందజేసి,అభినందనలు తెలియజేశారు.

## కెమికల్ ఇంజినీరింగ్‌లో ప్రత్యూషకు డాక్టరేట్



**ఏయూ న్యూస్ జనవరి :** ఆంధ్రా యూనివర్సిటీ కెమికల్ ఇంజినీరింగ్ విభాగంలో కె.వి.డి. ప్రత్యూషకు డాక్టరేట్ లభించింది. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆశా ఇమ్మానుయేల్ రాజ్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ప్రత్యూషకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో ప్రత్యూషకు పిహెచ్‌డి ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందించారు. కెమికల్ ఇంజనీరింగ్ పరిశోధకులు, ఆచార్యులు అభినందనలు తెలిపారు.

# 50వేల మంది సైనికోద్యోగులకు ఏయూ డిగ్రీలు

**✸కుటుంబ సభ్యులు 40వేల మందికి బీఏ డిగ్రీ ప్రధానం చేయాలని ప్రతిపాదన**

**✸ఏయూ వీసీ, కేఎస్‌బీ సెక్రటరీల సమావేశంలో నిర్ణయం**




ఏయూ న్యూస్, జనవరి: న్యూఢిల్లీ రక్షణ మంత్రిత్వ శాఖ, కేంద్రీయ సైనిక్ బోర్డ్ (KSB) సెక్రటరీ కమోడోర్ హెచ్.పి. సింగ్ ఆంధ్రా యూనివర్సిటీని సందర్శించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కెఎస్‌బి సెక్రటరీ సింగ్ మాట్లాడుతూ భారతదేశంలోని మాజీ సైనికులందరికీ ఆంధ్రా యూనివర్శిటీ నుండి హెచ్‌ఆర్‌ఎం డిగ్రీలో బి.ఎ ప్రదానం చేయడం చారిత్రాత్మకమన్నారు. ప్రతి సంవత్సరం మొత్తం 29 ఆర్‌ఎస్‌బీ ద్వారా దాదాపు 50,000 మంది మాజీ సైనికులకు ఏయూ నుండి డిగ్రీ ప్రదానం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో ఆంధ్రా యూనివర్సిటీని, వీసీ ఆచార్య ప్రసాదరెడ్డిని అభినందించారు. మాజీ సైనికుల పట్ల. మెడికల్ డిపార్ట్‌మెంట్, మాజీ సైనికులకు క్రెడిట్ ట్రాన్స్‌ఫర్ సిస్టమ్ ద్వారా డిప్లొమా ఇన్ ఫార్మసీని, మాజీ సైనికుల (ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్) కుటుంబ సభ్యులకు (ప్రతి సంవత్సరం దాదాపు 40,000 మంది మహిళలు) బి.ఎ డిగ్రీ ప్రదానం చేయడానికి మరో రెండు ఒప్పందాలు సమర్పించాలని అభిప్రాయపడు తున్నట్లు తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీ నుండి ఫైన్ ఆర్ట్స్‌లో ఆన్‌లైన్ తరగతుల ద్వారా అందజేయడం రెండు సంస్థలకు విజయం చేకూర్చు తుందన్నారు. రక్షణ మంత్రిత్వ శాఖ, ప్రభుత్వం ద్వారా సిఫార్సు చేసిన మాజీ సైనికులు, వారి కుటుంబాలకు సాధ్యమైన అన్ని సహాయాన్ని అందజేయనున్నట్లు వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఏయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. కృష్ణమోహన్, అనుబంధ ప్రొఫెసర్ డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్, ఆర్‌ఎస్‌బి డైరెక్టర్, ఎ.పి. బ్రిగ్. వి.వి. రెడ్డి, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లా సైనిక్ అధికారులు పాల్గొన్నారు.



# హాస్టల్స్‌ను పరిశీలించిన వీసీ

**అవసరమైన మరమ్మతులు చేపట్టాలని ఆదేశం**

**ఫార్మసీ హాస్టల్ నిర్వహణపై ప్రశంసలు**




**ఏయూ న్యూస్,** జనవరి : ఆంధ్రవిశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల పరిధిలోని శ్రీ కృష్ణదేవరాయ హాస్టల్‌ను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులకు పలు మౌళిక వసతుల కల్పనపై అధికారులతో చర్చించారు. అదే విధంగా భవనంలో పలు మరమ్మత్తులు దర్శనమివ్వడంతో చీఫ్ ఇంజనీర్ ఆర్.శంకరరావును పిలచి మాట్లాడారు. వర్సిటీలో హాస్టల్స్‌ను విభజించి, పర్యవేక్షణ బాధ్యతలు యూనివర్సిటీ ఇంజనీర్స్‌కు అప్పగించాలని సూచించారు. ప్రతీ హాస్టల్‌లో కాలానుగుణంగా అవసరమైన మరమ్మత్తులను గుర్తించి, సకాలంలో పూర్తిచేయాలని అన్నారు. తద్వారా విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పన చేయడంతో పాటు భవనాలను దీర్ఘకాలం పరిరక్షించడం సాధ్యపడుతుందన్నారు. అనంతరం ఏయూ ఫార్మశీ కళాశాల విద్యార్థినుల హాస్టల్‌ను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. హాస్టల్ నిర్వహిస్తున్న విధానం పట్ల ప్రశంసించారు. విద్యార్థినులకు ఉపయుక్తంగా మరిన్ని వసతుల కల్పన చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఫార్మా కళాశాల చీఫ్ వార్డెన్ ఆచార్య ఏ.కె.ఎం పవార్, సిఎస్‌ఓ మహ్మద్ ఖాన్, సైన్స్ కళాశాల వార్డెన్ ఆచార్య రామకృష్ణ,ఇంజనీరింగ్ అధికారుల, హాస్టల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ప్రజల సంక్షేమం కోసమే జీఓ నెం. 1

▶▶ మొదటి పేజీ తరువాయి

మనం వెనక్కి తీసుకురాలేమన్నారు. జి.ఓను రాజకీయ కోణంలో చూడటం మానుకోవాలన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం, ఇబ్బంది కలగకుండా చూసేవిధంగా ఈ జి.ఓ పనిచేస్తుందన్నారు. ఏయూఆర్ట్స్, కామర్స్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీరామ మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదుకోట్ల మందికి మేలు చేసే విధంగా చట్టాలు చేస్తారన్నారు. 1861 నుంచి నేటి వరకు ఎటువంటి మార్పులు చేయబడలేదన్నారు. ఈ చట్టానికి ఉన్న ప్రాధాన్యత నేపథ్యంలో గతంలో పనిచేసిన ఏ ప్రభుత్వం మార్పు చేయడం జరగలేదన్నారు. కేవలం కొందరిని బాధపెట్టడానికి, అపడానికి ఈ చట్టాన్ని తీసుకురావడం జరగలేదన్నారు. మన స్వేచ్ఛ ఇతరులను బాధపెట్టకూడదన్నారు. ప్రజల ప్రాణాలకు నష్టం జరగకుండా సమావేశాలు పెట్టుకోవచ్చునని చట్టం స్పష్టం చేస్తోందన్నారు. దీనిని వక్రీకరిస్తూ ఎమర్జెన్సీని తలపిస్తోందని ప్రచారం చేయడం సరికాదన్నారు. బిసిడిఈ సమన్వయకర్త ఆచార్య ఎన్.ఏ.డి పాల్ మాట్లాడుతూ ర్యాలీలు, సభలు నిర్వహించవద్దని ప్రభుత్వం ఎక్కడా చెప్పలేదన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ర్యాలీలు, సభలు నిర్వహించుకోవాలని జిఓ నెంబర్ 1 స్పష్టం చేస్తోందన్నారు. రాజకీయ కక్షసాధింపుగా జిఓ.నెంబర్ 1ని తీసుకురాలేదనే విషయం గుర్తించాలన్నారు. ప్రాణనష్టం జరిగిన కుటుంబాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

ఏయూ కామర్స్‌మేనేజ్‌మెంట్ విభాగం గౌరవ ఆచార్యులు పి.విశ్వనాథం మాట్లాడుతూ విమర్శించే వ్యక్తులు ముందుగా చట్టాన్ని చదవాలన్నారు. వాస్తవాలు, నిజాలను తెలుసుకునే ప్రయత్నం జరగాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలకు, వ్యక్తులకు ఈ చట్టాన్ని పరిమితం చేయడం జరగలేదన్నారు. ప్రజల మేలుకోరుకుని ఇటువంటి చట్టాలను తీసుకురావడం అభినందనీయమన్నారు. ఐఏఎస్ఈ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయం మహిళా ఉద్యోగుల సంగం తరపున జిఓ నెంబర్ 1ని తాము స్వాగతిస్తున్నామన్నారు. ఇటీవల జరిగిన వరుస సంఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రక్షణ, బాధ్యత ఎవరు స్వీకరిస్తారో చెప్పాలన్నారు. సోషల్ వర్క్ గౌరవ ఆచార్యులు పి.అర్జున్ జి.ఓ నెంబర్ 1ని అప్రజాస్వామికం అనడం సరికాదన్నారు. వరసు సంఘటనలతో ప్రజలు భయభ్రాంతులయ్యారని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజల ప్రాణాలను రక్షించాలనే ఉద్దేశంతో ఈ చట్టం తీసుకువచ్చారన్నారు. జి.ఓ నెంబర్ 1 లక్ష్యాన్ని అర్ధం చేసుకునే ప్రయత్నం చేయాలని చెప్పారు. న్యాయవాది పాకా సత్యనారాయణ మాట్లాడుతూ నిషేధం, ఆంక్షలకు వ్యత్యాసం ఉందనే విషయాన్ని గమనించకుండా ఇష్టంవచ్చినట్లు మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ చట్టంపై వాస్తవాలు తెలిపే విధంగా విస్తృత చర్చలు జరపాలన్నారు. క్రీడా విభాగ ఆచార్యులు ఎన్.విజయమోహన్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు ఎంతో ప్రధానమని, దీనికోసం తెచ్చిన చట్టాలపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేయడం అర్ధరహితమన్నారు. అర్ధశాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఎస్.పుల్లారావు మాట్లాడుతూ కొంతమంది ఏకపక్షంగా ఈ జిఓను వ్యతిరేకిస్తూ మాట్లాడుతున్నారని ఇది సరికాదన్నారు. ప్రజల బధ్రత ప్రభుత్వానికి ఎంతో ప్రధానమనే వాస్తవాన్ని గుర్తించాలన్నారు. క్రీడా విభాగాధిపతి ఆచార్య ఏ.పల్లవి మాట్లాడుతూ మానవత్వంతో పనిచేయడం ఎలా తప్పవుతుందన్నారు. అన్ని పార్టీలకు జి.ఓ వర్తిస్తుందని, ఎక్కడా నిషేధం లేదని, నిబంధనలు మాత్రమే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఆచార్య ఎన్.సత్యనారాయణ, ఏ.కె.ఎం పవార్, డాక్టర్ రాజమాణిక్యం, డాక్టర్ శ్రీనివాస్,న్యాయవాది చిన్నారావు, తదితరులు ప్రసంగించారు.

**జాతీయ స్థాయి యువజనోత్సవాలకు**

# ఏయూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు




**ఏయూ న్యూస్, జనవరి :** భారతదేశ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ జనవరి 12 నుంచి 16 వరకూ హుబ్లీ, డార్వాడ్, కర్నాటక రాష్ట్రంలో జాతీయ యువజనోత్సవాలను నిర్వహిస్తోంది. ఈ యువజనోత్సవాలకు ఆంధ్రా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం నుంచి 8 మంది వాలంటీర్లు ఒక ప్రోగ్రాం అధికారి పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఆంధ్రా యూనివర్సిటీ ఖ్యాతిని పెంపొందించేలా సాంస్కృతిక ప్రదర్శన ఉండాలని ఆకాంక్షించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. హరనాథ్ మాట్లాడుతూ దేశ నలుమూలలల నుంచి 1000 మంది యువత ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ఏయూ విద్యార్థులు ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ లా కాలేజి ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ పల్లవి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సీతామాణిక్యం పాల్గొన్నారు.

# ఏయూ భూముల పరిరక్షణకు శాశ్వత పరిష్కారం

## వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి కి పూర్వ విద్యార్థులు, ఆచార్యులు, కళాశాలల ప్రతినిధులు ప్రశంసలు

**ఏయూన్యూస్, జనవరి :** పాత సీబీఐ జంక్షన్ నుంచి పోలమాంబ ఆలయం వరకూ సువిశాలమైన ఏయూ స్థలం ఉంది. ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ నుంచి పోలమాంబ ఆలయం వరకూ రహదారికి ఆనుకొని ఉన్న 2.8 ఎకరాల విలువైన స్థలాన్ని కొందరు ఆక్రమించి అనధికారంగా దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. కారుషెడ్లు, వివిధ దుకాణాలు, టీ పాయింట్లు, టిఫిన్ సెంటర్లు నిర్వహిస్తూ అద్దెలు వసూలు చేసుకుంటున్నారు. గతంలో ఇక్కడ విచ్చల విడిగా ఆక్రమించుకొని ఇటువంటి వ్యవహారాలు నిర్వహిస్తున్నారు. తాజాగా ఏయూ అధికారులు మరో సారి జీవీఎంసీకి ఫిర్యాదు చేయడంతో అక్రమ నిర్మాణాలను అక్టోబర్ 31న తొలగించారు. ఎన్నో ఏళ్ల బట్టి ఆంధ్రాయూనివర్శిటి భూములు అన్యాక్రాంతమైయి ఉన్నట్లు గుర్తించారు. ఈ భూములు పరిరక్షణకు రాజ్యసభ సభ్యులు వి. విజయసాయిరెడ్డి సహాకారంతో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ నెపథ్యంలో . యూనివర్శిటి భూముల్లో నిర్మించిన దుకాణాలను తొలగించి, కబ్జా చేసిన ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకున్నారు. అక్రమణ దారులు గతంలో ఏయూ స్థలం ప్రహారీ గోడను పగుల తీసి ఆక్రమించి షెడ్లు నిర్మించిన వారి వద్ద ఆ స్థలానికి సంబంధించి ఎలాంటి ఆధారాలు వారి దగ్గర లేవు. చాలా కాలంగా ఆక్రమణలకు గురైన విలువైన ఏయూ భూములు స్వాధీనం చేసుకోవడం పట్ల ఏయూ ఆచార్యులు, నాన్ టీచింగ్, పరిశోధకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెద వాల్తేరు పోలమాంబ ఆలయానికి ఆనుకొని ఏయూకు 2.8 ఎకరాలు భూమి 1941లోనే దీనిని నిర్ణీత రుసుము చెల్లించి కొనుగోలు చేసింది. కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం అప్పటి నుంచి ఆభూమి ఏయూ స్వాధీనంలోనే ఉంది. టౌన్ సర్వే రిజిస్టర్ ప్రకారం ఈ భూములు ఏయూకు చెందినవేనని 1989 నాటి అడంగల్ కాపీలు ఏయూ వద్ద ఉన్నాయి. 1992లో ఈ స్థలాన్ని ఆక్రమించు కోవడానికి ప్రయత్నించిన కొందరు కోర్టుకు వెళ్లగా స్పెషల్ కోర్టు ఏయూకు అను కూలంగా తీర్పు ఇచ్చింది. 1993 ఫిబ్రవరి 16న తహసీ ల్దార్ స్వయంగా ఇక్కడ ఉన్న తాటాకు ఇళ్లను తొలగించారు. ఆక్రమణదారులైన కుందం అప్పారావుతో పాటు, మరో 13 మంది నుంచి భూమిని స్వాధీనం చేసుకొని ఖాళీ స్థలాన్ని ఏయూకు అప్పగించారు. దీనిపై ఏయూకు సర్వహక్కులు ఉన్నాయంటూ తహసీల్దార్ ఏయూకు లిఖిత పూర్వకంగా ఉత్తర్వులు ఇచ్చారు. పెట్రోలు బంక్ నుంచి పోలమాంబ ఆలయం వరకూ రహదారి విస్తరణకు ఏయూకు చెందిన ఈ స్థలం నుంచే కొంత భూమిని జీవీఎంసీకి అప్పగించింది. దీనికి పరిహారంగా ఏయూకు జీవీఎంసీ ప్రత్యామ్నాయ భూమిని సైతం ఇచ్చింది. అందులోనే ఏయూ అంతర్జాంతీయ విద్యార్థినులకు హాస్టల్ సముదాయాన్ని నిర్మించింది. సంక్రాంతి పురస్కరించుకుని ఇటీవల ఈ ఖాళీ స్థలంలో డిఆర్‌డిఎ నిర్వహించిన డాక్రా మహిళలకు వస్తు ప్రదర్శనకు వారం రోజులు పాటు ఏర్పాటు చేసారు. ఈ ప్రదర్శన ద్వారా లక్షలాది రూపాయలు డ్వాక్రా మహిళలు ఆధాయం చేకూరింది. ఈసందర్భంగా డిఆర్‌డిఎ అధికార్లు ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డికి అభినందనలు తెలిపారు.



### అభినందించాల్సిందే


ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని అభివృద్ది పథంలో పయనిస్తుంది అంటే డైనమిక్ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, ఆంధ్రవిశ్వవిద్యాలయం సంబందించిన భూములు గత యాబై ఏళ్ల గా పోలమాంబ గుడి నుంచి పెంట్రోల్ బంక్ వరకూ ఆక్రమణకు గురైయ్యాయి. ఈ భూములను మరళా వైస్ ఛాన్సలర్ ప్రభుత్వం సహాకారం తో 2.8 ఎకరాలు, సుమారు 250 కోట్ల రూపాయలు విలువ చేసే భూములు ఏయూ అధీనంలోకి వీసీ తీసుకువచ్చారు. సర్వత్రా అభినందనీయం. అలాగే గత ఏడాది నవంబర్ లో మద్దిలపాలెం నుంచి ఏయూ మహిళా ఇంజనీరింగ్ హాస్టల్స్ వరకు ఉన్న 73 ఎకరాలు స్థలం తుప్పలుతో నిండిఉన్న ఈ స్థలాన్ని అభివృద్ది చేసి క్రీడాలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేసిన వైస్‌చాన్సలర్ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి గారికి ప్రశంసనీయం. ఇంత అభివృద్ది కృషి చేస్తూనే వర్సిటిలో వసతి గృహాలు ఇన్నోవేషన్, నూతన భవనాలు నిర్మాణాలు చేపట్టి మంచి పేరు తెచ్చుకున్నారు.



అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ. పల్లవి
డిపార్ట్ మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్,ఏయూ

### ఏయూ భూములు రక్షించడం పట్ల అభినందన

ఆంధ్రవిశ్వవిద్యాలయం భూములు పరిరక్షించించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికే చెల్లింది. మా పెన్షనర్స్ తరపున అందరమూ అభినందనలు తెలిపుతున్నాం. గతంలో ఈ భూములు రక్షించాలని పూర్వ వీసీలు ట్రై చేసారు. కానీ ఎవరూ భూములు రక్షించ లేకపోయారు. ప్రసుత్తం డైనమిక్ వైస్ ఛాన్సలర్స్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి 2.8 ఎకరాలు భూమిని మరలా ఏయూ కి రప్పించి వర్శిటికి కోట్లాది విలువ చేసే భూములు ఆదాచేసారు. చాలా ప్రశంసించాల్సిన విషయం. అలాగే మద్దిలపాలెం నుంచి ఏయూ ఇంజనీరింగ్ మహిళా హాస్టల్స్ వరకు ఇటీవల అభివృద్ది చేసిన భూమి వర్సిటికి ఎంతో ఉపయోగం, ఈ భూముల్లో నాకు తెల్సి ఎలాంటి ఊటగెడ్డలు లేవు, వర్సపు నీటి చాయలు మాత్రమే, ఈ భూములు మరలా వర్సిటికి అందుబాటులోకి తెచ్చిన వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి వారికి అభినందనీయం.



గౌరవ అధ్యక్షులు టి. సైదయ్య , బికాం బిఎల్,
ఏయూ నాన్ టీచింగ్ పెన్షనర్స్ అసోసియేషన్

### ఏయూ భూమి 2.8 ఎకరాలు

ఆంధ్రవిశ్వవిద్యాలయం భూమి 2.8 ఎకరాలు ఆక్రమణ దారుల నుంచి వెనక్కి తీసుకువచ్చిన వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి వారికే చెల్లింది. ఇంతవరకూ ఏయూ భూమిని వెనక్కి రప్పించిన ధాఖలాలు లేవు. కబ్జా చేసిన భూమి అంతా ఏయూ కు చెందినదే, వర్సిటి భూములు ఆక్రమించడం చాలా తప్పు, ఇది అందరికీ చెందినది విద్యా సంస్థ చదువుల తల్లి చెందిన భూమి ఆక్రమించి వాడుకోవడం చాలా తప్పు, మా పెన్షనర్స్ అందరూ చాలా సంతోషించాం. గతంలో ఉన్న వీసీ ఆక్రమదారుల నుంచి భూమిని వెక్కి రప్పించాలని చూసారు. కాని సెంటు భూమి కూడా ఏయూ కు రప్పించలేని పరిస్థితి ఉంది. ఇంత సహాసోపేతమైన చర్యలు తీసుకున్న వైస్ ఛాన్సలర్ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి వారికే చెల్లింది. పెన్షనర్సు అందరూ అభినందనలు తెలియజేస్తున్నాం. .



అధ్యక్షులు జి. అప్పారావు
ఏయూ నాన్ టీచింగ్ పెన్షనర్స్ అసోసియేషన్

### భూములు వెనక్కి తీసుకువచ్చిన గనత వీసీదే

ఆంధ్రవిద్యాలయం భూములు పరిరక్షించించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికే చెల్లింది. ఇంతవరకు ఎవరూ ఈ భూములు గురించి పట్టించుకోలేదు. 2.8 ఎకరాల భూమి వర్సిటికి రప్పించి మంచి నిర్ణయం ను వీసీ తీసున్నారు. మేమంతా సమర్థిస్తున్నాం. ఏయూ భూములు కబ్జాచేయడం మంచి పనికాదు. ఎందరో విద్యార్థులు ఇక్కడ చదివి ఉన్నత స్థానాలు అదిరోహించారు. వీరంతా కూడా వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి కి వచ్చి అభినందనలు తెలుపుతున్నారు. వర్సిటి భూములు ఎవరూ ఆక్రమించినా వెనక్కి తీసుకోవాల్సిందే. రాబోయే తరాల వారికి భవనసముధాయాలు ఎక్కువగా ఉండాలి. అందువలన వర్సిటి కి భూములు చాలా అవసరం. ఇటీలవ 73 ఎకరాలు భూమిని అభివృద్ది చేసారు. ఆ భూమి విలువ కూడా వేల కోట్లు ఉంటుంది. ఈ భూమిలో క్రీడలకు ఉపయోగపడే విధంగా వీసీ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఇప్పటికే తెలియజేసారు. ఏయూ అభివృద్ది పథంలో పరుగులెడుతుందంటే వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి వారి కృషి ఎంతో ఉంది. ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నాను.



ఆచార్య ఎన్.ఎ.డి.పాల్
అకడమిక్ స్టాఫ్ కళాశాల అసోసియేట్ డైరెక్టర్ ఏయూ





# సమతా కళాశాలలో సంక్రాంతి సంభరాలు




**ఏయూ న్యూస్, జనవరి:** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎఫిలేయేషన్ కళాశాలలో సంక్రాంతి సంభరాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సమతా కళాశాలలో ముందస్తుగా సంక్రాంతి సంభరావు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కళాశాల డీన్, కరస్పాండెంట్ ఆచార్య ఎస్. విజయరవీంద్ర జ్యోతి వెలిగించి ప్రారంబించారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హరిదాసు,గంగిరెద్దు వేశాలు,సాంప్రదాయ నృత్యాలు, వేషధారణ, మెహేంది, రంగవల్లులుపతంగులు, భోగి మంటలు, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మూడు రోజులు సాగే సంక్రాంతి పండుగ ప్రతి వారు సాంప్రదాయ బద్దంగా జరుపుతారని, ఆచార్య విజయరవీంద్ర తెలిపారు. డైరెక్టర్, ఇన్ చార్జి ప్రిన్సిపాల్ ఆచార్య జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది సమతా కళాశాలలో సంక్రాంతి సంభరాలు నిర్వహించి విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలు గురించి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు ఆటలు పోటీలు, ముగ్గులు పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో సమతా కళాశాల అధ్యాపకులు పాల్గోన్నారు.







## ఏవిఎన్ కళాశాలలో సంక్రాంతి సంభరాలు ప్రారంభించిన కళాశాల కరస్పాండెంట్ ఎవి అధీప్‌రావ్,

**ఏయూ న్యూస్, జనవరి:** ఏవిఎన్ కళాశాలలో సంక్రాంతి సంభరాలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఎ.వి. అధీఫ్ రావ్ ముఖ్యఅతిథిగా పాల్గోని ప్రారంబించారు. అనంతరం మాట్లాడుతూ మన సాంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేసే విధంగా ఈ సంక్రాంతి ఉత్సవాలు ప్రతి ఏడాది నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాంప్రదాయ దుస్తులతో విద్యార్థులు ఉపాద్యాయులు సంక్రాంతి సంభరాల్లో పాల్గోన్నారు. ఎవిఎన్ కళాశాల ఇంచార్జిప్రిన్సిపాల్ ఎం.సింహాద్రినాయుడు తదితరులు పాల్గోన్నారు.





ఏయూ లుక్స్



# ఫిబ్రవరి 21,22 తేదీల్లో ఏయూలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



ఏయూ న్యూస్, జనవరి : ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగువిభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషాదినోత్స వాన్ని పురస్కరించుకొని పిబ్రవరి 21, 22తేదీల్లో జరిగే అంతర్జాతీయ తెలుగుభాషా ఉత్సవాలను నిర్వహించటానికి తెలుగు విభాగ ఆచార్యులతో పాటు వివిధ తెలుగుభాషా, సాహితీ సంస్ధప్రతినిధులతో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పివి.జి.డి. ప్రసాదరెడ్డి తో సమావేశమై పలు అంశాల పైవిస్తృతంగా చర్చించారు. అనంతరం తెలుగు ఆచార్యులు, సమైక్య భారతి ప్రతినిధులు ఈసదస్సు గురించి తెలియజేస్తూ శాస్త్రసాంకేతిక రంగాలలో వార్షికంగా పరిశోధనాత్మకంగా జరుగుతున్న దేశీయ అంతర్జాతీయ సమావేశాల తరహాలో ప్రప్రధమంగా తెలుగు భాషా సమావేశాలు ఆంధ్ర విశ్వకళా పరిషత్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్ర విశ్వకళా పరషత్ తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఈ అంతర్జాతీయ తెలుగు భాషా సమావేశాలు, పరిశోధనా సదస్సులు జరుగుతాయని, కేవలం ప్రాచీన తెలుగు భాషా సాహిత్య వైభవాలను కొనియాడటానికే పరిమితం కాకుండా ఆధునిక తరానికి రాబోయే తరానికి తెలుగు భాషా మాధుర్యాన్ని రుచి చూపించ వలసిన అవసరం ఉందని అందుకు అధ్యాపకులు విద్యార్ధుల మనసు గుర్తెరిగి నూతన బోధనాపద్ధతులు అవలంభిచాలనే విషయాన్ని ఈసమావేశాల ద్వారా చర్చిస్తామన్నారు. ప్రస్తుత కాలానికి తగినట్లుగా కంప్యూటర్ అంతర్జాల విజ్ఞానానికి అందించటానికి ప్రధానంగా ఈసదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగుభాషలో తెలుగు పరిశోధన లో అంతర్జాల కంప్యూటర్ వంటి ఆధునిక శాస్త్రసాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించడానికి ఉన్న అవకాశాలు పరికరాలు సాధకబాధకాలు వంటిఅంశాలపై విస్తృతమైన చర్చ జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా ఒక సమావేశమందిరంలో తెలుగు పరిశోధకుల సదస్సులో తెలుగులో పరిశోధనచేసిన వారు, చేస్తున్న వారు, చేయాలనుకుంటున్నవారు అందరూ పాల్గొని పరిశోధనకు కావలసిన విధివిధానాలు లభ్యమయ్యే పరికరాలు ఎదురయ్యే సమస్యలు వాటిని అధిగమించడానికి సలహాలు సూచనలు వంటి అంశాలపై కూలంకుష చర్చచేయాల్సి ఉంటుందన్నారు. పరిశోధన పూర్తి చేసినవారు తమసిద్ధాంత వ్యాసాల ప్రదర్శనకు తదుపరి పరిశోధకులకు సలహాలు సూచనలు ఇవ్వడానికి మరింత మంది తెలుగు లో పరిశోధనలు చేపట్టడానికి ప్రోత్సాహం వంటివి లభిస్తాయని నిష్ణాతులైన ఆచార్యులు, పరిశోధనా పర్యవేక్షకులు తమతమ అనుభవ సారాన్ని పరిశోధనా విద్యార్థిలోకానికి అందిస్తారని, ఈసమావేశాల్లో తెలుగు భాషాభిమానులు పరిశోధకులు ముఖ్యంగా తల్లిదండ్రులు తెలుగుని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వారే తెలుగు భాషను అభివృద్ధి చేయగలరన్నారు. అందరికీ ఉపయోగ పడేవిధంగా ఉండే ఈసదస్సులలో పౌరులందరూ పాల్గొనేలా ప్రణాళికలు తయారుచేస్తామని తెలుగును కాపాడే బాధ్యత కేవలం ప్రభుత్వాలకు వదిలిపెట్టకుండా సమాజంలోని సభ్యులందరితో పాటు ముఖ్యంగా తల్లిదండ్రులు, వివిధసాహితీ సంస్ధలు అందరూ సంయుక్తం గా పాల్గొంటే ఈ కార్యక్రమం దిగ్విజయమవు తుందన్నారు. తెలుగుభాష మనం కోరుకుంటు న్నట్లుగా పదికాలాల పాటు నిలిచి ఉంటుందని కేవలం తెలుగుమీడియం,ఇంగ్లీష్ మీడియం అన్నచర్చలోకి పోకుండా ఎక్కడ ఉన్నా, ఏవృత్తిలో, ఏచదువులోఉన్న తెలుగును అభ్యసిస్తూ వినియోగిస్తూ భాషను పెంపొందించు కోవాలనే లక్ష్యంతో ఈసదస్సులు జరుగుతా యన్నారు.

తెలుగుభాషను పదిమందితో పంచుకోవాలి అన్నఉద్దేశంతో ఈసమావేశాలు జరుగుతున్నాయని ప్రభుత్వం వారిసహకారంతో విశ్వవిద్యాలయాల వారి ఆధ్వర్యంలో ఒక్కొక్కసంవత్సరం ఒక్కొక్క విశ్వవిద్యాలయం లో ఫిబ్రవరి 21,22 తేదీల్లో నిరంతరం కొనసాగాలని కార్యకర్తల సంకల్పం అని అవకాశాన్ని బట్టి ఆగస్టులో మధ్యంతర సమావేశాన్ని పరిశోధన విద్యార్థులకు ఉద్దేశించి అంతర్విశ్వవిద్యాలయ పరిశోధనా సదస్సుగా కూడా జరపాలని నిర్ణయించినట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఆచార్యులు ఆచార్య జి యోహాన్‌బాబు, ఆచార్య వెలమల సిమ్మన్న, డాక్టర్ ఏ.సీతారత్నం, డాక్టర్ బూసి వెంకటస్వామి, సమైక్య భారతి జాతీయ గౌరవాధ్యక్షుడు భారత అంతరిక్ష విభాగంలో శాస్త్రవేత్త గా పనిచేస్తున్న డాక్టర్ మూర్తి రేమళ్ళ, సమైక్య భారత జాతీయ సమన్వయకర్త పి. కన్నయ్య, సమైక్య భారతి ముఖ్య సలహాదారు డాకర్ఎం. విజయగోపాల్, డాక్టర్ డి.వి. సూర్యారావు, గిడుగు నాగేశ్వరరావు, యూఎస్ఏ నుంచి నాటా ప్రతినిధి సుధారాణ తదితర తెలుగు భాషాభిమానులు ఉన్నారు.

## ఏయూలో ఉద్యోగ నియామకాల పేరుతో అసత్య ప్రచారం సామాజిక మాధ్యమాలలో వస్తున్న ప్రకటనలు నమ్మకండి

### ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్

**ఏయూ న్యూస్, జనవరి,** టైపిస్టు,రికార్డ్ అసిస్టెంట్ ఉద్యోగాల భర్తీపై సామాజిక మాధ్యమాలలో వస్తున్న ప్రకటనలు అవాస్తవమని, ఇటువంటి ప్రకటనలు నమ్మవద్దని,ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ తెలిపారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో 33 పోస్టులు భోధనేతర ఉద్యోగాలు భర్తీ చేస్తున్నారని దరఖాస్తులు చేసుకోవాలంటూ అసత్య ప్రకటనలు సామాజిక మాధ్యమాలలో దర్శనమిచ్చాయి. రికార్డ్ అసిస్టెంట్, టైపిస్ట్ తదితర బోధనేతర ఉద్యోగాలు ఏయూలో భర్తీచేస్తున్నట్లు ఈప్రకటనల్లో పేర్కొనడం గమనార్హం. ఈ ప్రకటనలు ఏయూ అధికారులదృష్టికి రావడంతో వారు అప్రమత్తమయ్యారు. ఆంధ్రాయూనివర్సిటీ రిక్రూట్మెంట్ 2023 పేరుతో. వెబ్‌సైట్‌లో ప్రకటనలు దర్శన మివ్వడంతో ఏయూ అధికారులు వెంటనే స్పందించారు. ఆంధ్రశ్వవిద్యాలయంలో ప్రస్తుతం ఎటువంటి ఉద్యోగాల భర్తి కి నోటిఫికేషన్‌జారీ చేయలేదని రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ స్పష్టం చేశారు. సామాజికమాధ్యమాలలో జరుగుతున్న అసత్య ప్రచారంపై పోలీసులకు తాము ఫిర్యాదు చేస్తున్నామన్నారు. నిరుద్యోగ యువత ఈప్రకటనలు చూసి మోసపోవద్దని రిజిస్ట్రార్ హెచ్చరించారు.



ఏయూలో ఎటువంచి నియామకాలు జరిపినా విశ్వవిద్యాలయం అధికారిక వెబ్‌సైట్ https:// www.andhrauniversity.edu.in లో ఉద్యోగ ప్రకటన వివరాలు ఉంచడం జరుగుతుందని చెప్పారు. అసత్య ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దని రిజిస్ట్రార్ స్పష్టం చేశారు.

## డిసిఎంఎస్ బీఓఎస్ ఛైర్మన్‌గా ఆచార్య వెంకటేశ్వర్లు

### ఉత్తర్వులు అందజేసిన వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి



**ఏయూ న్యూస్, జనవరి,** ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్‌గా ఆచార్య పి. వెంకటేశ్వర్లు నిమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి నుంచి నియామక ఉత్తర్వులను ఆయన స్వీకరించారు. అనంతరం విభాగంలో బిఓఎస్ ఛైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించారు. ఆచార్య పి. వెంకటేశ్వర్లు ప్రస్తుతం ఏయూ డాక్టర్ వి.ఎస్. కృష్ణా గ్రంధాలయాధికారిగా సేవలు అందిస్తున్నారు. గ్రంధాలయ అభివృద్ధికి విశేషమైన కృషి చేసారు. అలాగే ఆర్ట్స్ కళాశాల వార్డెన్‌గా కూడా సేవలు అందించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లును విభాగం ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# నెట్ బాల్ యూనివర్శిటి,ఏయూ ఇంటర్ కాలిజియేట్ పోటీలు ప్రారంభించిన

## ఆంధ్రాయూనివర్శిటి డాక్టర్ బి.ఆర్ అంభేద్కర్ ఛైర్ ఫ్రొఫెసర్ ఎం. జేమ్స్ స్టీఫెన్





**ఏయూ న్యూస్, జనవరి,** ఆంధ్రవిశ్వవిద్యాలయం నెట్ బాల్ పోటీలు మిసెస్ ఎవిఎన్ కళాశాళలో ఈనెల జనవరి 9,10 తేదీల్లో జరిగాయి. పురుషుల, విభాగంలో జరిగిన ఈపోటీలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఛైర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం జేమ్స్ స్టీఫెన్ ముఖ్యఅతిథిగా పాల్గొనిప్రారంభించారు.మహిళల విభాగం పోటీలను మిస్ ఎవిఎన్కళాశాల కరస్పాండెంట్ ఎవి అదీఫ్ భానోజీరావ్ ప్రారంబించారు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్స్సైన్సెస్ ఆచార్య ఎన్ విజయమోహన్ మాట్లాడులతూ ఎంపికయిన వారు ఆంధ్రాయూనివర్శిటి ట్టులో ఆడేందుకు అవకాశం కల్గుతుందన్నారు. ఎవిఎన్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ఎం సింహాద్రినాయుడు, పిడి గోపికృష్ణ, డాక్టర్ లంకపల్లి బుల్లయ్యకళాశాల వ్యాయామ విద్యా విభాగం ప్రతినిధి డాక్టర్. వై. శ్రీనివాసరావు, డాక్టర్ వి.ఎస్.కృష్ణాకళాశాల లెక్చరర్ ఇన్ఫిజికల్ ఎడ్యుకేషన్ వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ వి.సంధ్యారాణి, పిడి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు. నెటబాల్ పోటీల్లో పురుషులు విబాగంలో ఎవిఎన్కళాశాల, ప్రదమస్థానంలోను, డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల, ద్వితీయ స్ధానంలో ఎ.వి.ఆర్. డిగ్రీకళాశాల మూడవ స్థానంలోను, మహిళల ఇంటర్ కాలియేట్ నెట్బాల్ పోటీల్లో ప్రథమ స్థానంలో ఎ.వి.ఎన్.కళాశాల, ద్వితీయ స్థానంలో సెంట్ జోసెఫ్ ఉమెన్ కళాశాల, మూడవ స్థానంలో డాక్టర్ వి.ఎస్. కృష్ణాకళాశాల నిల్చాయి. ఈ సందర్భంగా ఎవిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సింహాద్రి నాయుడు విజేతలకు బహుమతి ప్రధానం చేసారు.












# ఉషు యూనివర్శిటి పురుషుల మహిళల జట్లు ఎంపిక



## పూర్వ బి.ఎస్.ఎఫ్, ఐ.జి రాఘవాఛారి

**ఏయూ న్యూస్, జనవరి,** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉషు యూనివర్శిటి పురుషుల, మహిళల జట్టు ఎంపికలు గురువారం జరిగాయి. ఏయూ వ్యాయామ విద్యా విభాగంలో జరిగిన ఈ ఎంపిక, పోటీలను పూర్వ బి.ఎస్.ఎఫ్ ఐ.జి రాఘువాచారి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఉషు క్రీడలో ప్రాముఖ్యత సాధించిన వారికి మంచి ఉపాధి అవకాశాలుతోపాటు శారీరక దారుఢ్యం కల్గుతుందన్నారు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సస్ ఆచార్య ఎన్. విజయమోహన్ మాట్లాడుతూ ఇక్కడ ఎంపికయిన వారు ఆల్ ఇండియా యూనివర్శిటి ఉషు పోటీల్లో పాల్గొంటారని, చండీఘుర్ యూనివర్శిటి మహాలిలో ఈ పోటీలు ఫిభ్రవరి 7 నుంచి 11 వరకు జరుగుతాయని తెలిపారు. ఇక్కడ ప్రతిభ సాదించిన క్రీడాకారులు ఏయూ జట్టు ఎంపికవుతారన్నారు..ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ. పల్లవి, ద్రోణాచార్య అవార్డి ఐ. వెంకటేశ్వరరావు, నేషనల్ రిపరీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422